పోలీసుల అదుపులో నిందితులు

బ్యాక్‌డోర్‌లో ఉద్యోగాలంటూ మోసం

నలుగురు నిందితులు అరెస్ట్

సిటీబ్యూరో, జనవరి 28 (నమస్తే తెలంగాణ): ఉద్యోగాలిప్పిస్తామంటూ నమ్మించి మోసం చేస్తున్న ముఠాను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర కథనం ప్రకారం.. బేగంపేట్‌కు చెందిన గడ్డపొల్ల పవన్‌కుమార్, ఓల్డ్‌సఫిల్‌గూడకు చెందిన బోగ రేవంత్, అంబర్‌పేట్‌కు చెందిన సుధీర్, ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లాకు చెందిన రాజీవ్‌రెడ్డిలు ఒక ముఠాగా ఏర్పడ్డారు.బ్యాక్‌డోర్ నుంచి సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగాలిప్పిస్తామంటూ నమ్మిస్తూ అమాయకుల వద్ద నుంచి డబ్బు తీసుకుంటున్నారు. నకిలీ ఈమెయిల్ ఐడీలు, నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు తయారు చేసి ఈఎంకేఈఐ.సీజె వెబ్‌సైట్‌ను ఉపయోగిస్తూ ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారిని ఈ ముఠా సంప్రదించి.. వారికి మెయిల్స్ పంపిస్తుంటుంది. 13 మంది నిరుద్యోగుల నుంచి ఈ ముఠా రూ. 26.25 లక్షలు వసూలు చేసింది. దీనిపై బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదులు బృందం రంగంలోకి దిగి ముఠాలోని నలుగురిని అదుపులోకి తీసుకుంది. వీరినుంచి రూ.5.67 లక్షల నగదు, నకిలీ జాబ్ ఆఫర్ లెటర్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణకు ఈ కేసును మారేడ్‌పల్లి పోలీసులకు అప్పగించారు.

పకడ్బందీగా సైబర్ నేరాలను అడ్డుకోవాలి

పోలీసులు, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలి

సమావేశంలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

సమావేశంలో మాట్లాడుతున్న అధికారి, చిత్రంలో నగర సీపీ సీవీ ఆనంద్, ఇతర పోలీస్, బ్యాంకు అధికారులు

సిటీబ్యూరో, జనవరి 28 (నమస్తే తెలంగాణ): పెరుగుతున్న సైబర్‌నేరాలను అడ్డుకోవడంలో పోలీసులతో పాటు బ్యాంకుల పాత్ర కీలకమని, అందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరముందని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. మంగళవారం సీనియర్ బ్యాంకు అధికారులు, ఆర్‌బీఐ ఆఫీసర్స్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బ్యాంకుల నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు ఎదురవుతున్న సమస్యలు, వాటిని ఎదుర్కొవడానికి చేయాల్సిన పనులు, మున్ముందు సమన్వయంతో పనిసేందుకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్(ఎస్‌ఓపీ) ఎలా ఉండాలనే అంశాలను ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ వివరించారు. సైబర్‌నేరాల దర్యాప్తులలో బ్యాంకుల నుంచి ఎదురవుతున్న సమస్యలు, వేగంగా సమాచారం బ్యాంకుల నుంచి రాకపోవడం, బాధితులకు రిఫండ్, అకౌంట్స్ స్టేట్‌మెంట్, నిబంధనలు పాటించకుండా కరెంట్ ఖాతాలు, ఫ్రాడ్ స్టార్స్ నిర్వహించే మూల్ అకౌంట్స్, సైబర్‌నేరగాళ్లు బ్యాంకు ఖాతాలను ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారు, షెల్ కంపెనీ పేరుతో ఖాతాలు తెరవడం, పీపీఎన్ఎస్ ద్వారా లావాదేవీలు నిర్వహించడం వంటి సమస్యలను సీపీ బ్యాంకు ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలను అధిగమించడానికి సైబర్ క్రైమ్ యూనిట్ తయారు చేసిన జియో బెస్ట్ అకౌంట్స్ వెరిఫికేషన్, రియల్ టైమ్ మానిటరింగ్, మల్టీ ఫ్యాక్టర్ అథింటికేషన్, ప్రొటోకాల్స్ సూచనలు చేశారు. ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ కమల్ ప్రసాద్ పట్నాయక్, ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ రుచి అస్తానాలు ఆయా అంశాలపై మాట్లాడారు. ఈ సమావేశంతో సైబర్‌నేరాలను అరికట్టేందుకు కావాల్సిన చర్యలు, పోలీసుల సూచనలతో మరింత పకడ్బందీగా సైబర్‌నేరాలను అడ్డుకోవడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. బ్యాంకింగ్ సెక్టార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల మధ్య ఇలాంటి సమావేశాలు , వర్క్‌షాప్‌లు నెలకొకసారి నిర్వహించడం వల్ల మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సైబర్‌క్రైమ్ డీసీపీ, ఏసీపీ, లీగల్ అడ్వైజర్లు, ఆయా బ్యాంకుల ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఎస్‌ఓపీ తయారు చేసి సమస్యల పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు చేసేందుకు ఉపయోగపడుతుందని నగర పోలీస్ కమిషనర్‌తో పాటు, బ్యాంకు అధికారులు అభిప్రాయపడ్డారు.

భర్త, అత్తామామల వేధింపులు

ప్రభుత్వ డాక్టర్ ఆత్మహత్యాయత్నం

ఎల్బీనగర్, జనవరి 28 : భర్త, అత్తామామలు, వారి కుటుంబ సభ్యుల వేధింపులు భరించలేనంటూ ఓ ప్రభుత్వ డాక్టర్ సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం.. కోహెడ గ్రామానికి చెందిన కర్రి వెంకట్‌రెడ్డి కుటుంబం ప్రస్తుతం చంపాపేట ప్రెస్ కాలనీలో నివసిస్తోంది. వెంకట్‌రెడ్డి కుమారుడు సికిందర్‌రెడ్డికి నాంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌గా పనిచేస్తున్న ప్రణీతతో 2018లో వివాహం జరిగింది. వీరికి ఒక కూతురు ఉంది. మొదట్లో అమెరికాలో ఉండి.. ఆ తర్వాత నగరానికి వచ్చారు. కొంతకాలం తర్వాత భర్తతో పాటుగా అత్తామామల వేధింపులు ప్రణీతకు ఎక్కువ కావడంతో పెద్దల సమక్షంలోనూ పంచాయితీలు జరిగాయి. అయినా అత్తింటి కుటుంబం తనను నిత్యం వేధింపులకు గురి చేస్తున్నదని, వీరికితోడు వారి ఆడపడుచులు, బంధువులు కూడా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపిస్తూ డాక్టర్ ప్రణీత సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు మాత్రలు మింగింది. పోలీసులకు మొరపెట్టుకున్నా తనకు న్యాయం జరగడం లేదని, తన అత్తింటివారి నుంచి తనకు న్యాయం జరగదని కన్నీటి పర్యంతం అవుతున్నది. ప్రస్తుతం స్థానిక కర్మన్‌ఘాట్ జీవన్ ఆసుపత్రిలో ప్రణీత చికిత్స పొందుతోంది. కాగా.. పోలీసులకు ఫిర్యాదులు చేసినా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ప్రణీత ఆత్మహత్యాయత్నం చేసిందని ఆరోపిస్తూ బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు.

డాక్టర్ ప్రణీత

హారతి వేడుకల అపశ్రుతిలో ఇద్దరు మృతి

చికిత్స పొందుతూ గణపతి..

గల్లంతైన అజయ్ మృతదేహం లభ్యం..

హుస్సేన్‌సాగర్ మధ్యలో టపాసులు కాల్చుతుండగా ప్రమాదం

కారకుడైన కేంద్ర మంత్రిపై కేసు నమోదు చేస్తారా?..లేదా?

సిటీబ్యూరో/బేగంపేట్ జనవరి 28: హుస్సేన్ సాగర్‌లో పటాకుల పేలుడు ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఇందులో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ ఒకరు, అందులో గల్లంతైన మరొకరు అజయ్ మృతదేహం మంగళవారం బయటపడింది. ఈ ప్రమాదానికి కారణమైన బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై ఇప్పుడు పోలీసులు కేసు పెడుతారా? అరెస్ట్ చేస్తారా? అనే విషయాలు ఇప్పుడు నగరవాసులను ప్రశ్నిస్తోంది. మరో పక్క సోషల్‌మీడియాలో ఇవే ప్రశ్నలు నెట్‌జనులు ప్రభుత్వానికి వేస్తున్నారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఆదివారం రాత్రి భారతమాత మహాహారతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకలు పూర్తయిన తరువాత హుస్సేన్‌సాగర్ మధ్య లో టపాసులు కాల్చాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండు పడవల్లో భారీగా పటాకులు తీసుకొని హుస్సేన్‌సాగర్ మధ్యలోకి వెళ్లారు. రెండు పడవల్లో ఏడుగురు ఉన్నారు. హుస్సేన్‌సాగర్ మధ్యలో పడవలపై ఉంటూ టపాసులు కాల్చుతుండగా నిప్పు రవ్వలు వచ్చి పడవలో ఉన్న టపాసులపై పడడంతో ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా టపాసులు పేలాయి. దీంతో రెండు పడవల్లో ఉన్న వారు ప్రమాదానికి గురయ్యారు. ఇందులో ముగ్గురికి గాయాలు కాగా, మరో నలుగురు సాగర్‌లోకి దూకి ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఇందులో అజయ్ కూడా ఉన్నాడు. గాయాలపాలైన వారిలో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన గణపతిని యశోద దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయితే నాగారంకు చెందిన అజయ్ గల్లంతైన విషయం ఆలస్యంగా తెలవడంతో అతని కోసం సోమ, మంగళవారాలు గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం అజయ్ మృతదేహం హుస్సేన్‌సాగర్ నుంచి బయటకు తీశారు. అప్పటికే అతని కుటుంబ సభ్యులు హుస్సేన్‌సాగర్ వద్దకు వచ్చి అజయ్ ప్రాణాలతో బయటకు రావాలంటూ కోరుతూ ఎదురు చూశారు. మంగళవారం అతని మృతదేహం బయటపడిందని తెలుసుకొని కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. బుధవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని ఎస్సై హనుమంత్ తెలిపారు. ఇది లాఉండగా మృతి చెందిన అజయ్, గణపతిలు ఒకొరికొకరు తెలిసిన వాళ్లు. హుస్సేన్‌సాగర్ మధ్యలో టపాసులు కాల్చేందుకు వెళ్తున్న పడవల్లో ఆ దృశ్యాలను చూసేందుకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సెక్రటేరియేట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

అజయ్ (ఫైల్)

బాధ్యత ఎవరిదీ...?

ఇద్దరిని పొట్టన పెట్టుకున్న పడవల ప్రమాదానికి పోలీసులు ఎవరినీ కారకులు చేయనున్నారు అనేది ఇప్పుడు అందరిలో మెదలుతున్న ప్రశ్న. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగానే పడవల్లో వెళ్లి టపాసులు కాల్చారు. అయితే ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అనుమతులున్నా, హుస్సేన్‌సాగర్ మధ్యలో టపాసులు కాల్చేందుకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదని పోలీసులు తెలిపారు. టపాసులు కాల్చేందుకు తమ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని సెంట్రల్ జోన్ డీసీపీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఈ ప్రమాదానికి కారకులపై పోలీసులు కేసులు పెడుతారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. కాగా..సెంట్రల్ జోన్‌లోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో పుష్ప సినిమా హిరో అల్లు అర్జున్‌పై పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి చూపించారు. పడవల్లో జరిగిన ప్రమాదం ఘటనలో హైదరాబాద్ పోలీసులు ఎలా స్పందిస్తారోనని నగర ప్రజలు ఎదురు చూస్తున్నారు.

శోకసంద్రంలో మృతుల కుటుంబాలు

సిటీబ్యూరో, జనవరి 28 (నమస్తే తెలంగాణ): బోటు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయం వారి కుటుంబాల్లో విషాధాన్ని మిగిల్చింది. చేతికందిన పిల్లలు ఇలా ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈసీఐఎల్ హనుమాన్ టెంపుల్ లైన్లో నివాసముండే అజయ్(20) ఆదివారం నెక్లెస్ రోడ్డులో జరిగిన భారత మాతకు హారతి కార్యక్రమానికి స్నేహితులతో కలిసి హాజరయ్యాడు. హుస్సేన్‌సాగర్ మధ్యలో టపాసులు కాల్చే కార్యక్రమాన్ని కళ్లారా చూడాలని వెళ్లి.. జరిగిన ప్రమాదంలో గల్లంతయ్యాడు. హైడ్రాకు సంబంధించిన డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చేపట్టి మంగళవారానికి అతడి మృతదేహాన్ని బయటకు తీశారు. అలాగే... పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన గణపతి డ్రైవర్‌గా పనిచేస్తూ పడవలో వెళ్లాడు. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించగా అతడు మృత్యువాత పడ్డాడు.

ఆటోలో దోపిడీకి యత్నం

పోలీసుల అదుపులో ఇద్దరు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 28: ఆటో ఎక్కిన వ్యక్తిపై దోపిడీకి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను లాలాగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2022లో జరిగిన ఒక కేసులో నిందితుడిగా ఉన్న ఒంగోలుకు చెందిన బోళ్ల రామకృష్ణ (25) కోర్టుకు హాజరయ్యేందుకు సోమవారం మల్కాజిగిరి కోర్టుకు వచ్చాడు. తిరిగి అర్ధరాత్రి దాటిన తరువాత సుమారు ఒంటి గంటకు ఎల్‌బీనగర్ వెళ్లేందుకు ఆటో ఎక్కాడు. ఆటో నడిపిస్తున్న చంద్రకిరణ్ (28)తో పాటు ఆటోలో అతడి స్నేహితుడు మణికంఠ (23) సైతం ఉన్నాడు. కొంత దూరం వెళ్లిన తరువాత రామకృష్ణ జేబులో ఉన్న సెల్‌ఫోన్‌తో పాటు రూ.8,500 నగదును లాక్కున్నారు. దీనిని ప్రతిఘటించిన రామకృష్ణపై దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో లాలాపేట ఫ్లైఓవర్‌పై నెమ్మదిగా వెళ్తున్న ఆటోను అక్కడే పెట్రోలింగ్ విధుల్లో ఉన్న రాజశేఖర్, మహేశ్‌లు పరిశీలించారు. ఆటోలో ఏదో గొడవ జరుగుతుందని గ్రహించి, వెంటనే ఆపి ఆరా తీశారు. వారిని వెంటనే లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితులపై కేసు నమోదు చేశారు. వారినుంచి సెల్‌ఫోన్‌తో పాటు రూ.8,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో మణికంఠ 2017 నుంచి ఇప్పటి వరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపు ఆరు చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తెలిసింది. పెట్రోలింగ్ సిబ్బందిని పోలీసు అధికారులు అభినందించారు.

లైంగికదాడి.. 20ఏండ్ల జైలు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జనవరి 28 (నమస్తే తెలంగాణ): మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడు లింగాల దీపక్ (32)కు 20 ఏండ్ల జైలుశిక్షతోపాటు రూ.20వేల జరిమానా విధిస్తూ ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి పుష్పలత మంగళవారం తీర్పు ప్రకటించారు. అలాగే.. బాధిత బాలికకు రూ.5లక్షల నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. జరిమానా చెల్లించని సమక్షంలో అదనంగా జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్‌రెడ్డి కథనం ప్రకారం.. మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే బాలికను నిందితుడు లింగాల దీపక్ బలవంతంగా పక్కింట్లోకి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడగా.. 2023లో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన అధికారి కె.పరశురామ్ బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేసి కేసు నమోదు చేశారు. లీగల్ సపోర్టు ఆఫీసర్ టి.కల్పన బాలికపై జరిగిన లైంగికదాడి వివరాల్ని సేకరించి, సాక్షాన్ని కోర్టుకు సమర్పించే విధంగా బాలికను ప్రోత్సహించారు. కోర్టు జవాన్ సాయికుమార్ సాక్షులను సోమవారం కోర్టు ఎదుట ప్రవేశపెట్టడంతో సుదీర్ఘ విచారణ చేపట్టిన కోర్టు నిందితుడు నేరం చేసినట్టు రుజువుకావడంతో శిక్షను ఖరారు చేసింది.

కబళించిన మృత్యువు..

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు విద్యార్థులు మృతి

మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్‌పై ముగ్గురు..

బండ్లగూడ, జనవరి 28 : ట్రిపుల్ రైడింగ్.. ఆపై అతివేగంతో వెళ్తుండగా బైక్ అదుపుతప్పి ఫ్లై ఓవర్‌పై విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు దవాఖానకు తీసుకువెళ్తుండగా మృతి చెందారు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పతేదర్వాజ ప్రాంతానికి చెందిన యూనస్ కుమారుడు మహ్మద్ అహ్మద్(14), సయ్యద్ శా మహ్మద్‌ఖాద్రి(14), సైయ్యద్ ఇమ్రాన్(15)లు స్నేహితులు. జగ్నెకిరాత్ కావడంతో ఇంటి పక్కన ఉన్న హజ్జమ్‌ఖాన్ మసీదుకు వెళ్లి నమాజ్ చేసి వస్తామని చెప్పి బైక్ (టీఎస్12ఈజెడ్9577)పై ఈ ముగ్గురు బయలు దేరారు. మంగళవారం అర్ధరాత్రి 1.40 గంటలకు బహదుర్‌పురా నుంచి ఆరాంఘర్ వైపు అతివేగంగా వస్తుండగా మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్‌పై బైక్ అదుపుతప్పి డివైడర్ మధ్య ఉన్న ఇనుప కరెంట్ స్తంభానికి ఢీకొన్నది. దీంతో సయ్యద్ శా మహ్మద్ ఖాద్రీ అక్కడికక్కడే మృతి చెందగా, మిగిలిన ఇద్దరిని ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాలను ఉస్మానియా మార్చురీకి తరలించారు. మహ్మద్ అహ్మద్ తండ్రి యూనస్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

సయ్యద్‌శా మహ్మద్‌ఖాద్రి(ఫైల్)

మహ్మద్ అహ్మద్ (ఫైల్)

నాన్నతో కలిసి స్కూల్‌కు వెళ్తుండగా..

లారీ టైర్ల కింద పడి బాలిక..

బంజారాహిల్స్, జనవరి 28: స్కూల్‌కు వెళ్లేందుకు తండ్రితో పాటు బైక్ మీద బయలు దేరిన పదేళ్ల బాలిక రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. ఫిలింనగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. షేక్‌పేటలోని మైహోమ్ రెయిన్‌బో అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్న గడ్డం హేమసుందర్‌రెడ్డి ఓ చానల్‌లో డిజిటల్ విభాగంలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అయన కుమార్తె గడ్డం అథర్వి(10) మణికొండలోని ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నది. మంగళవారం ఉదయం హేమసుందర్‌రెడ్డి.. తన కుమార్తెను స్కూల్‌లో దింపేందుకు యాక్టివాపై బయలుదేరారు. ఉదయం 8.10 గంటల ప్రాంతంలో షేక్‌పేట నుంచి మణికొండ రోడ్డులో వెళ్తుండగా ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో చక్కెర లోడ్‌తో ఓఆర్‌ఆర్ వైపుకు వెళ్తున్న లారీ.. బైక్‌ను ఢీకొట్టింది. దీంతో యాక్టివాతో సహ హేమసుందర్‌రెడ్డి కుడి వైపునకు పడిపోగా, అథర్వి ఎడమవైపు లారీ వెనకటైర్ల కింద కిందపడడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మరో ఐదు నిమిషాల్లో స్కూల్‌వద్దకు చేరుకునేలోగానే తన కళ్లముందే కుమార్తె మృతి చెందడంతో హేమసుందర్ గుండెలు పగిలేలా రోధించడం అక్కడున్న వారందరికీ కన్నీళ్లను తెప్పించింది. ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ యాసిన్ ఖురేషీని స్థానికులు చితకబాది పోలీసులకు అప్పగించారు. రోడ్డు ప్రమాదంపై సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రమాదానికి కారణమైన లారీని ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. లారీ డ్రైవర్ యాసిన్ ఖురేషీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గడ్డం అథర్వి(ఫైల్)

ట్యూషన్‌కు వెళ్లి వస్తూ 10వ విద్యార్థి..

పీర్జాదిగూడ, జనవరి 28: ట్యూషన్‌కు వెళ్లి వస్తుండగా 10వ తరగతి విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మండలం, కాచవానిసింగారంలో నివాసం ఉంటున్న మోతీరాం కుమారుడు తేజ చౌదరి(14) నారపల్లి దివ్యానగర్‌లోని నల్లమల్లారెడ్డి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. సోమవారం ఉదయం స్కూటీపై పర్వతాపూర్‌లో స్పాంజిల్లా గ్రేటర్ కమ్యూనిటీలో ట్యూషన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా కాచవానిసింగారం సమీపంలోకి రాగానే ముందునుంచి వెళ్తున్న టిప్పర్ ఒక్కసారిగా యూ టర్న్ తీసుకోవడంతో వెనకాల వస్తున్న తేజ టిప్పర్ ముందు టైర్‌కు ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తేజ టైర్ కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

తేజ (ఫైల్)

రెండవ హైదరాబాద్ స్పోర్టింగ్ చాలెంజ్ క్లబ్ ఫుట్‌బాల్ టోర్నీలో హైదరాబాద్ గ్లోబ్ ఫుట్‌బాల్ క్లబ్ చాంపియన్‌గా నిలిచింది. మంగళ వారం జరిగిన ఫైనల్లో హైదరాబాద్ గ్లోబ్ ఎఫ్‌సీ 1-0 తేడాతో హైదరాబాద్ ఏజీవోఆర్‌సీ విజయం సాధించింది. ఆట ప్రథమార్థంలోనే ఇంతియాజ్..హైదరాబాద్ గ్లోబ్ ఎఫ్‌సీకి గోల్ అందించింది. నిరుడు జరిగిన ఫైనల్లోనూ గ్లోబ్ ఎఫ్‌సీ విజేతగా నిలిచింది. - హైదరాబాద్, ఆట ప్రతినిధి

రద్దీ ప్రాంతాల్లో దొంగతనాలు.. ఇద్దరు అరెస్ట్

మన్సూరాబాద్, జనవరి 28: రద్దీ ప్రాంతాల్లో తిరుగుతూ సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశా, జాజ్‌పూర్, మంతిర గ్రామానికి చెందిన దీపక్ ప్రధాన్ (25) ప్రస్తుతం నాగోల్, బండ్లగూడ, అయ్యప్పకాలనీలో నివాసముంటున్నాడు. అదే ప్రాంతానికి చెందిన ధన్‌రాజ్ ప్రధాన్ (19) ..దీపక్ ప్రధాన్‌తో కలిసి ఉంటున్నాడు. ఇద్దరు కూలీ పనులు చేస్తుంటారు. కూలీ పని చేయగా వచ్చిన డబ్బులతో జల్సాలను తీర్చుకోవడం కష్టంగా మారడంతో దొంగతనాలు చేయాలని పథకం వేసుకున్నారు. జనసంచారం ఎక్కువగా ఉండే బస్టాప్‌లు, వారాంతపు సంతల్లో సంచరిస్తూ సెల్‌ఫోన్‌లు అపహరించడం, జేబు దొంగతనాలు చేయడం మొదలుపెట్టారు. నాగోల్ బస్టాప్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్న నాగోల్ పోలీసులకు వారిద్దరు అనుమానాస్పదంగా కనిపించారు. వెంటనే అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా దొంగతనాల విషయం బయటపడింది. వారి వద్ద నుంచి ఒక బైక్, 16 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు దీపక్‌ప్రధాన్, ధన్‌రాజ్‌ప్రధాన్‌ను రిమాండ్‌కు తరలించారు.

నిందితులు దీపక్ ప్రధాన్, ధన్‌రాజ్ ప్రధాన్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-326937
★సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం: ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981. NT-339216

BUSINESS OFFER
★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722
★రన్నింగ్‌లో ఉన్న బిజినెస్‌కో సంఇన్వెస్ట్‌మెంట్ పార్ట్‌నర్ కావలెను. ఫోన్: 8106734546. NT-329010

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

PLOT FOR SALE

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638
★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

HMDA PLOTS
★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ|| డె|| స్పాట్ రిజి|| విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

PLOTS & LANDS FOR SALE
★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు ''ఓపెన్ ప్లాట్లు'' మరియు ''వ్యవసాయ భూములు'' అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

LAND FOR SALE
★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

WANTED
jobs Apply Now!
★Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం||లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605. NT-329061

CHANGE OF NAME
★I, VIJAYA BHASKARA REDDY KESHAVAREDDYGARI, S/o. K.Janardhana Reddy, R/o. H.No. 15-21-1/MIG-180, Balaji Nagar, Kukatpally, Hyderabad-500 072, Telangana, have Changed My Name as VIJAYA BHASKARA REDDY KESHAVAREDDY. NT-329067
★I, AAMIR SALAM SHEIKH, S/o. Mr. Salam Abdulmiya Sheikh, R/o. Plot No. 74, Flat No. 3, Sharief Residency, P&T Colony, Near MS School, Suncity, Hyderabad, T.S. In My Aadhar Card My Name mentioned as AAMIR SALAM SHEIKH. In My SSC Certificate My Name mentioned as SHEIKH AAMIR ABDUL SALAM. Both Names AAMIR SALAM SHEIKH & SHEIKH AAMIR ABDUL SALAM are belongs to one and the same person only, have Changed My Name as AAMIR SALAM SHEIKH for all purposes. NT-327468
★My Son CHITTURI TEJEP (Old Name), S/o. Chitturi Naga Rambabu, R/o. H.No. 3-7-199/3/28F4, Mahalaxmi Vambe Colony, Saroornagar, R.R. Dist., Hyderabad. I have Changed My Son Name as CHITTURI JAIDEEP (New Name), S/o. Chitturi Naga Rambabu for all purposes. NT-329068
★I, THOKALA SANTHOSHI REDDY, D/o. Tokala Prathap Reddy, R/o. F.No. 101/2, SRK Developers, Rd. No. 3, Arunodaya Nagar, Nagole, Hyd-500 068. I have Changed My Name from TOKALA SANTOSHI REDDY to THOKALA SANTHOSHI REDDY, D/o. Tokala Prathap Reddy for all purposes. NT-Venkat
★I, E.M.POOJA, D/o. Late E.SATYANARAYANA, Residence of H.No.1-1-92/A, Laxminagar Colony, Old Alwal, Sec-bad, T.G-500 010. Changed me and My Father Name as EDUMA POOJA, D/o. Late EDUMA SATYANARAYANA. NT-330453

CHANGE OF NAME
★I, PADARTHI BALAKRISHNA, S/o. Late Padarthi Narayana Swamy, My Father's Army service No: 7067646, R/o. Flat No. 111, Maanasa Nest Apartments, M.J. Colony, Moulali, Hyd-500 040, T.G. mentioned My Name VENKATA BALA KRISHNA RAO (in Father's Record) to be Changed to PADARTHI BALAKRISHNA and My Sister's Name VASANTHI (in Father's Record) has been Changed to PADARTHI VASANTHI. After Marriage Changed to BHUPALAM VASANTHI. This is for Changing Children Names in Army Records of PADARTHI NARAYANA SWAMY (Service No: 7067646). NT-329012

LOST
★I, G.BHARATHI, W/o. G.KAMESWRA RAO, R/o. H.No. 5-55/2, Adarsh Nagar Colony, Serlingampally, Hyderabad-500 019, T.S, hereby inform that I have Lost My Original Sale Deed Document bearing No: 1309/1981, SRO Mehidhipatnam, not traced in the House. If anybody found, pls. Call: 9701240994. NT-334052
★I, G KAMESWARA RAO, S/o. G Rama Murthy, R/o. H.No. 5-55/2, Adarsh Nagar Colony, Serlingampally, Hyderabad-500 019, T.S, hereby inform that I have Lost My Original Sale Deed Document bearing No: 1427/1987, SRO Patancheru, not traced in the House. If anybody found, pls. Call: 9701240994. NT-334052
★I, SOMIREDDY BHASKAR REDDY, S/o. Somireddy Malla Reddy, R/o. H.No. 5-66/6, Vinayaka Nagar Colony, Pedda Amberpet, Abdullapurmet, R.R. Dist-501 505, has Lost My Original Passport No: E8686747, while travelling towards Pedda Amberpet from Hayathnagar on 20/12/24. If anyone found, pls. Cont: 9848192850. NT-330451

పాస్‌పోర్ట్ పోయినది
★నేను, ఆశిష్ సిక్కా, ఈ క్రింది వివరాలను కలిగి ఉన్న నా పాస్‌పోర్ట్‌ను పోగొట్టుకున్నానని ఇందుమూలముగా తెలియజేయుచున్నాను. పాస్‌పోర్ట్ నెంబర్: A7280930, జారీ చేసిన తేది: 24-02-1999, చెల్లుబాటు: 23-02-2009. దొరికితే దయచేసి నన్ను 8008137775లో సంప్రదించండి. సమాచారం కోసం మరియు అవసరమైన లాంఛనాలను నెరవేర్చడానికి ఈ నోటీసు జారీ చేయబడినది. NT-40529

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205